డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

- యువకులు, విద్యార్థులు దూరంగా ఉండాలి
- సన్మార్గంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం
- మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో అవగాహన ర్యాలీలు
- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.., ప్రతిజ్ఞలు

మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని, అందుకు కృషిచేయాలని పోలీసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చోట్లా విద్యార్థులు, యువకులు, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీలు తీశారు. 'మాదక ద్రవ్యాలు వద్దు-ఆరోగ్యం ముద్దు.., డ్రగ్స్‌కు బానిసకాకండి-ఆరోగ్యాన్ని కాపాడుకోండి..' అంటూ నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా చోట్ల విద్యార్థులు, యువకులతో డ్రగ్స్, వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. పలువురు మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సన్మార్గంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి అమ్మడం, సేవించడం నేరమని, శిక్ష విధిస్తారని హెచ్చరించారు.

తాండూర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న తాండూర్, మాదారం పోలీసులు

కౌటాల మండల కేంద్రంలో పోలీసులు, విద్యార్థుల ర్యాలీ..

హాజీపూర్ : ముల్కల్లలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

తాండూర్, జూన్ 26 : సర్కిల్ పరిధిలోని తాండూర్, మాదారం పోలీస్ స్టేషన్ల పరిధి, విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల పరిధిలో విద్యార్థులతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమాల్లో తాండూర్, మాదారం ఎస్ఐలు సీహెచ్ కిరణ్‌కుమార్, గొల్లపల్లి అనూష, తాండూర్ హైస్కూల్ హెచ్ఎం డీ శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, జూన్ 26 : జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి కన్నెపల్లి చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి కన్నెపల్లి ఎస్ఐ గంగారాం ర్యాలీ తీశారు. కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూర్ టౌన్, జూన్ 26 :లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో చెన్నూర్ పట్టణ సీఐ రవికుమార్, ఎస్ఐ శ్వేత, పోలీసులు ర్యాలీ తీశారు. పట్టణ ప్రజలు, విద్యార్థులతో కలిసి ప్రధాన రహదారి వెంబడి, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటపల్లి, జూన్ 26 : ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు, ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ తీసి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ ఎస్ఐ రాజేందర్, ప్రభుత్వ ఉన్నత, ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు కృష్ణమూర్తి, లావణ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హరిత, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

సిర్పూర్(టీ), జూన్ 26 : మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు నుంచి బస్టాండ్ మీదుగా పాఠశాల విద్యార్థులు, న్యాయవాదులతో కలసి న్యాయమూర్తి అజయ్ ఉల్లం ర్యాలీ తీశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ కుమార్, న్యాయవాదులు గంట కళ్యాణ్, సతీశ్, సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దహెగాం, జూన్ 26 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అమరేందర్‌తో కలిసి విద్యార్థులకు ఎస్ఐ కందూరి రాజు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లి, జూన్ 26 : మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగంపెల్లి భూమేశ్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, హెచ్ఎం శంకర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి రాజన్న, తదితరులు ఉన్నారు.

హాజీపూర్, జూన్ 26 : మండల కేంద్రంలో విద్యార్థులతో ఎస్ఐ గోపతి సురేశ్ ర్యాలీ తీశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ముల్కల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ర్యాలీ తీశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు బొమ్మ గణపతి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే దొనబండ జడ్పీ పాఠశాలకు విద్యార్థులు ర్యాలీ తీశారు. ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, విద్యార్థులు, ఉపాధ్యయులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జైపూర్, జూన్ 26 : పీహెచ్‌సీ నుంచి వైద్య సిబ్బందితో కలిసి వైద్యుడు ముస్తఫా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ డాక్టర్ సింధూజ, ఫార్మాసిస్టు చంద్రయ్య, సూపర్‌వైజర్ శోభారాణి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, జూన్ 26 : పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత, విద్యార్థులకు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శంకరయ్య, ఎస్ఐ అంజయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, జూన్ 26 : పట్టణంలో ఆయా పాఠశాల విద్యార్థులు, యువకులతో లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ అవగాహన ర్యాలీ తీశారు. స్థానిక పాత బస్టాండ్ నుంచి ఊట్కూర్ చౌరస్తా వరకు ప్ల కార్డులతో నిర్వహించారు. పట్టణ ఎస్ఐలు చంద్రకుమార్, రామయ్య, పోలీసులు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వం దవాఖానలో నిర్వహించిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, వైద్యులు సురేశ్, పవిత్ర, రవళి, సిబ్బంది పాల్గొన్నారు.

జన్నారం, జూన్ 26 : మండల కేంద్రంలో యువకులు, విద్యార్థులతో ఎస్ఐ రాజవర్ధన్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన యువకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చింతలమానేపల్లి కేజీబీవీలో ఎస్ఐ నరేశ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మాదక ద్రవ్యాల అలవాట్ల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

కౌటాల, జూన్ 26 : మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ మధూకర్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, జడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

సీసీసీ నస్పూర్, జూన్ 26 : సీసీసీ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. అలాగే పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఇక్కడ సీఐ మోహన్, ఎస్ఐ సంతోష్, ఏఎస్ఐ అక్బర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి, జూన్ 26 : సర్కిల్ పోలీసులు, సింగరేణి అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ తీశారు. సింగరేణి పాఠశాల నుంచి మార్కెట్, పలు కార్మిక కాలనీల మీదుగా సాగింది. పాఠశాలలు, బొగ్గు గనులపై ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విద్యార్థులు, సింగరేణి ఉద్యోగులకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్, దేవాపూర్ ఎస్ఐలు రాజశేఖర్, ప్రవీణ్, జీ రాజశేఖర్, ఆంజనేయులు, సింగరేణి అధికారులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, జూన్ 26 : కేజీబీవీలో విద్యార్థులకు ఎస్ఐ రాజశేఖర్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు న్విహించారు. విజేతలకు తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నుంచి వచ్చిన అప్రిషియేషన్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునిత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెంచికల్ పేట్, జూన్ 26 : మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఎస్ఐ కొమురయ్య ర్యాలీ తీశారు. జడ్పీ సెకండరీ పాఠశాల, ఎల్లూరు ఆశ్రమ పాఠశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెరమెరి, జూన్ 26 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎస్ఐ గుంపుల విజయ్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ పరశురాములు, పోలీసులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన, జూన్ 26 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాంకిడి, జూన్ 26 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సీఐ బీ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాగర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భీమారం, జూన్ 26 : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో యువకులు, స్థానికులకు ఎస్ఐ రామరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, జూన్ 26 : మండలంలోని ధర్మారావుపేట ఉన్నత పాఠశాలలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యక్తిత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ధర్మారావుపేట గ్రామ వీధుల్లో ర్యాలీ తీశారు. పాఠశాల హెచ్ఎం సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జూన్ 26 : వన్‌టౌన్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ తీశారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, పలు విషయాలపై వివరించారు. బజార్ ఏరియా జడ్పీ పాఠశాల నుంచి పాతబస్టాండ్ మీదుగా కాంటా చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. బెల్లంపల్లి రూరల్ సీఐ అష్టలుద్దీన్, ఎస్ఐ రమేశ్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్ టీఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్లు కాంపల్లి శంకర్, రేష్మ ఆధ్వర్యంలో కళాశాల నుంచి మెయిన్‌రోడ్డు వరకు అవగాహన ర్యాలీ తీశారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, ఎక్సైజ్ ఎస్ఐ శారద, కానిస్టేబుళ్లు శిరీష, శ్రీలత, విజయ, గణేశ్, సతీశ్‌గౌడ్, వాజిద్, దినేష్ పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆవుల అంజయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎడ్ల సోమయ్య అవగాహన కల్పించారు.

జైనూర్, జూన్ 26 : ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు రెవెన్యూ, పోలీస్, ఐసీడీఎస్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ అంజయ్య, ఎస్ఐ సందీప్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఐసీడీఎస్ సీడీపీవో ఇందిరా, రెవెన్యూ శాఖ డీడీ ఆడ బీర్‌షావ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కమిషనర్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

చెన్నూర్, జూన్ 26 : చెన్నూర్ మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చైర్‌పర్సన్ అర్చనాగిల్డా తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన బుధవారం సాధారణ సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నర్సరీల అభివృద్ధి పనులు, వాటర్ ట్యాంకర్ కొనుగోలు, బతుకమ్మ వాగు నుంచి నూతన పైపు లైన్ నిర్మాణం, పట్టణంలోని వార్డుల్లో మురుగు కాలువల మరమ్మతులాంటి సుమారు 25 అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే పట్టణంలో విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సరఫరా నిలిపివేయాలని అధికారులకు సూచించారు. కాగా, కోతుల బెడద నివారించాలని కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, జాడి సురేఖ, గర్రెపల్లి శాంతరాణి, కో-ఆప్షన్ సభ్యుడు కేవీఎం శ్రీనివాస్ సమావేశంలో విన్నవించారు. గత సమావేశంలో రూ.90వేలు కేటాయిస్తూ తీర్మానం చేసినప్పటికీ ఏ చర్యలూ లేవన్నారు. ఈ సమావేశంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కమిషనర్ గంగాధర్, ఏఈ సాయి కిరణ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సహేరా బాను ఆరోపణలు అర్థరహితం

మాట్లాడుతున్న బండి సదానందం

తాండూర్, జూన్ 26 : రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం హెచ్చరించారు. మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సహేరాబాను తనపై చేసిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. తాను భూ కబ్జాకు పాల్పడినట్లుగాని, రౌడీ షీటర్ అని గానీ నిరూపిస్తే దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రెండేళ్ల క్రితం తన సమీప బంధువు వద్ద భూమి కొనుగోలు చేస్తే 8 నెలల క్రితం గెలిచిన ఎమ్మెల్యేలు వినోద్, వివేక్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. దొంగ పట్టాలు చేసుకొని కబ్జాలకు పాల్పడుతూ బ్లాక్ మెయిలింగ్ వ్యవహారాలు చేసే సహేరాభాను మిగతా వారిని కూడా అదే దృష్టితో చూస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆర్డీవో కార్యాలయంలో ఆ రైతులు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. నిరాధార ఆరోపణలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా, పరువు నష్టం దావా కూడా వేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జక్కుల రాజన్న, గోగవేణి రాజయ్య, ముచ్చర్ల గోపి, గంగుల వీరేశం, చెగ్యాల రవికుమార్, నవాబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు భూమి విరాళం

పాఠశాలకు విరాళంగా ఇచ్చిన భూమి వద్ద దాత హరిరామ్‌నాయక్

దండేపల్లి, జూన్ 26 : దండేపల్లి మండలం కర్ణపేట ప్రాథమిక పాఠశాలకు అవసరమైన భూమిని అదే గ్రామానికి చెందిన హరిరామ్‌నాయక్ విరాళంగా అందజేశారు. భవన నిర్మాణానికి సరిపడా స్థలం లేకపోవడంతో హెచ్ఎం శివప్రసాద్, విద్యార్థులు, గ్రామస్తుల కోరిక మేరకు సరిపడా భూమిని అందిస్తానని తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, గ్రామానికి వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి రాజన్న, నాయకులు వెంగళరావు తదితరులున్నారు.

28న ఉచిత కంటి వైద్య శిబిరం

చెన్నూర్, జూన్ 26 : లయన్స్ క్లబ్ మంచిర్యాల, కరీంనగర్ జిల్లా రేకుర్తి కంటి దవాఖాన ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ ఈ నెల 28న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ తెలిపారు. ఈ మేరకు చెన్నూర్‌లోని మున్సిపాల్ కార్యాలయంలో బుధవారం చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కౌన్సిలర్లు సంబంధిత పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పలుమార్లు పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి, అవసరమైన 300మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

హాజీపూర్, జూన్ 26 : భద్రాచలం ఐటీడీఏ పీవోగా బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌ను బుధవారం కలెక్టరేట్‌లో టీఎస్జీవో నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని, ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తగిన సహాయ, సహకారాలు అందించారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు తిరుపతి, రామ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సత్కారం

లక్షెట్టిపేట, జూన్ 26 : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్‌ను బుధవారం కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తొగరి రాజు, సభ్యులు దమ్మ నారాయణ, చిప్పకుర్తి నారాయణ, మాలెం చిన్నయ్య, ఆసాది పురుషోత్తం, చుంచు రమేశ్, అల్లంపల్లి రమేశ్, బైరం లింగన్న, గరిసె రవీందర్, సుధాకర్, దుర్గాం జనేయులు, గుత్తికొండ శ్రీధర్, సన్ని, ప్రేమ్‌సాగర్, సత్తయ్య, ప్రసాద్, నరేశ్, శాంతికుమార్, ఏసన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

కాగజ్‌నగర్ రూరల్, జూన్ 26 : కాగజ్‌నగర్ మండలం రాస్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఇందారపు ప్రకాశ్, దివ్యశ్రీ, మహిపాల్, గాయత్రి, అఫ్తాబ్ అహ్మద్, సంతోషకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్ల తిరుపతి, ఏఏపీసీ అధ్యక్షురాలు టేకం దేవి, ఉపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, ఏటుకురి శ్రీనివాస్, వార్ల ఉమేశ్ పాల్గొన్నారు.

ఆపన్నహస్తం అందించరూ..!

చికిత్స పొందుతున్న నీలి రమేశ్

బెల్లంపల్లి, జూన్ 26 : గుండెపోటు వచ్చి మంచిర్యాలలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్సపొందుతున్న బెల్లంపల్లి మండలం చాకెపల్లికి చెందిన నీలి రమేశ్.. వైద్య ఖర్చుల నిమిత్తం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. బెల్లంపల్లి కాళోజీ శాఖ గ్రంథాలయంలో స్వీపర్‌గా పని చేస్తున్న రమేశ్‌కు ఈ నెల 23న అకస్మాత్తుగా ఛాతీలో మంట, ఆయాసం వచ్చింది. బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానలో చికిత్స చేయించుకున్నాడు. పరిస్థితి విషమించడంతో 25న మంచిర్యాలలోని ప్రైవేట్ దవాఖానలో చేరాడు. పరీక్షించిన వైద్యులు గుండె రక్తనాళాలు మూసుకుపోవడంతో మూడు స్టంట్లు వేశారు. వారి దగ్గర ఉన్నదానితో పాటు, అప్పుగా తెచ్చి డబ్బు చెల్లించారు. ఇంకా చెల్లించాల్సి ఉందని రమేశ్ కొడుకు సాయికృష్ణ తెలిపారు. నిరుపేద కావడంతో దాతల సాయం కోరుతున్నాడు. ఎవరైనా సాయం చేయాలనుకునే వారు 99513 03324 నంబర్‌కు పోన్ పే, గూగుల్ పే చేయాలని వేడుకున్నాడు.

పాఠశాలల బంద్ విజయవంతం

తాండూర్, జూన్ 26 : పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ తాండూర్‌లో విజయవంతమైంది. పాఠశాలలు ప్రారంభమైనా పుస్తకాలు పంపిణీ చేయకపోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తున్నదని మండిపడింది. స్వచ్ఛందంగా పాఠశాలలు మూసివేసి సహకరించినందుకు ఏబీవీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

లక్షెట్టిపేట, జూన్ 26 : పట్టణంలోని కొన్ని పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనగా, మరికొన్ని పాఠశాలలను ఏబీవీపీ నాయకులు వెళ్లి మూసివేయించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు ఈశ్వర్ డిమాండ్ చేశారు.

జిల్లా అధికారుల సొసైటీ నూతన కార్యవర్గం

నస్పూర్, జూన్ 26 : మంచిర్యాల జిల్లా అధికారుల హౌజ్ బిల్డింగ్ మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా డీఆర్డీవో కిషన్, కోశాధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా జడ్పీ సీఈవో గణపతినాయక్, డీఐఈవో శైలజ, అసోసియేషన్ అధ్యక్షులుగా డీపీవో వెంకటేశ్వర్‌రావు, సంక్షేమాధికారి చిన్నయ్య, సంయుక్త కార్యదర్శులుగా డీఈవో యాదయ్య, జిల్లా మైనార్టీ అధికారిగా రాజేశ్వరి, గంగారాం, తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, స్వామిరెడ్డి, శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, నర్సింహాచారి, న్యాయ సలహాదారులుగా హరనాథ్, రాజ్‌వీరు, గోపాల్, ఉదయ, గజానంద్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. అనంతరం కార్యవర్గ సభ్యులు కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

నవోదయ ప్రిన్సిపాల్‌కు ఉద్యోగోన్నతి

కాగజ్‌నగర్, జూన్ 26 : కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బండ్ల చక్రపాణి ఉద్యోగోన్నతి పొందారు. 13 ఏండ్లుగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన, పుణేలోని నవోదయ విద్యాలయ సమితి రీజినల్ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా ఉద్యోగోన్నతి పొందారు. ఇన్నేండుల విద్యాలయాన్ని వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. 28న పుణేలో అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

28న జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

నస్పూర్, జూన్ 26 : జిల్లాలో 4వ తరగతి చదువుతూ మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 28న జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్‌వీరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆధార్‌కార్డు, విద్యార్హత, జనన, కుల ధ్రువీకరణ పత్రాలు, 4 ఫొటోలతో రావాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 99635 39234, 94909 19110, 96660 26047 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, ANTAKALA SRINIVAS, S/o Late Antakala Gangareddy (Old Name) Age: 45 years, Occ: Agriculture, R/o H.No. 13-321